క్లుప్తంగా

ఏటీఎంలో సాయం పేరిట మోసం

తెనాలిరూరల్: ఏటీఎం వద్ద సహాయం చేయమని అడిగిన వృద్ధుడిని మోసం చేసి కార్డు మార్చి నగదు దోచుకుంటున్న వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ నాజరుపేటకు చెందిన గాలిపర్తి రవీంద్రనాథ్ కోర్టు గుమాస్తాగా పని చేసి రిటైర య్యారు. ఈ నెల 8వ తేదీన ఏటీఎంకు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తిని డబ్బులు డ్రా చేసేందుకు సహాయం కోరగా అతను నగదు డ్రా చేసి ఇచ్చాడు. అప్పటి నుంచి రోజుకు రూ. 10 వేలు చొప్పున నగదు డ్రా అవుతోంది. మంగళ వారం గమనించుకున్న రవీంద్రనాథ్ తన ఏటీఎం కార్డును మార్చినట్టు గుర్తించారు. పోలీ సులను ఆశ్రయించగా వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెగా క్యాంపస్ డ్రైవ్‌లో ఉద్యోగాలు



తెనాలి: ఎన్నారై ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యం లో తెనాలిలో గల డిగ్రీ కాలేజీలో ఈనెల 10న జరిగిన సాధారణ మెగా క్యాంపస్ డ్రైవ్‌లో వివిధ కంపెనీలకు తమ విద్యార్థులు 84 మంది ఎంపికై నట్లు కాలేజీ సీఈవో సీహెచ్ ఉమామహేశ్వర రావు తెలియజేశారు. ఇప్పటికీ మొత్తం మూడు దశల్లో జరిగిన ఇంటర్వ్యూల్లో దాదాపు 95 శాతం మంది ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపి కయ్యారని తెలిపారు. విద్యార్థులను సీఈవోతో పాటు ఎన్నారై ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెం ట్ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం .లాజర్‌బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

తెనాలిరూరల్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని వాహ నాన్ని సీజ్ చేశారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని నందివెలుగు నుం డి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ సీహెచ్ ప్రతాప్ కుమార్, సిబ్బంది మంగళవారం తెల్లవారుజా మున నందివెలుగు ప్రధాన సెంటరులో వాహన తనిఖీలు చేపట్టారు. ఓ వాహనంలో 120 బస్తాల రేషన్‌బియ్యం ఉండడాన్ని గుర్తించి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేశారు. సత్తె నపల్లికి చెందిన రమణయ్య బియ్యాన్ని తరలి స్తున్నారని గుర్తించారు. అతనితో పాటు డ్రైవ రును అదుపులోకి తీసుకున్నారు. బియ్యంను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎక్కడ విక్రయిస్తారన్న ది విచారణలో తేలాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

తెనాలిరూరల్: లారీ ఢీకొని యువకుడు తీవ్ర గాయాలపాలైన ఘటన తెనాలిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కందుల రాజేష్ పాలిష్ పని చేస్తుంటాడు. ఉదయం బైక్‌పై నందులపేట వెళుతుండగా ముందు వెళుతున్న లారీ సడెన్ బ్రేక్ వేయడంతో లారీ ఢీకొని తీవ్ర గాయాలపా లయ్యాడు. స్థానికులు బాధితుడిని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు.

మురుగు నిల్వ ఉండకుండా చూడండి



తెనాలిఅర్బన్: జంపని కాల్వలో ఎక్కడ మురుగు నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ అసి స్టెంట్ కమిషనర్ వీఎం.లక్ష్మీపతిరావు సూచిం చారు. పట్టణంలోని నాజర్‌పేట, గాంధీనగర్, తదితర ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్య టించారు. ఆ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. దోమల వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టరు లక్ష్మీనారా యణ, నజీర్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

గోవులకు పండ్లు, గ్రాసం పంపిణీ



తెనాలి: పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ లోని శ్రీవాసవీ పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) గురు పాదధూళి కార్యక్రమంలో భాగంగా మంగళ వారం గోవులకు పండ్లు, గోగ్రాసం తినిపించా రు. రైతు క్షేమార్థం, ధర్మసంస్థాపనార్థం బాల స్వామీజీ ఈనెల 15వ తేదీ నుండి 'తిరుమల మహాపాదయాత్ర'ను చేపడుతున్న విషయం తెలిసిందే. భక్తజన సమూహంగా ఈ యాత్ర ను ఆరంభించనున్నారు. దీనికి ముందుగా తెనాలిలో 'గురు పాదధూళి' కార్యక్రమాన్ని ప్రతిరోజూ చేస్తున్నారు. స్థానిక గంగానమ్మ పేటలోని శ్రీవిద్యాపీఠం శ్రీసాలిగ్రామ పీఠం నుండి బయలుదేరి బుర్రిపాలెం రోడ్డులోని గోశాల వరకు పాదయాత్ర చేస్తున్నారు. మఠం కార్యదర్శి రావూరి సుబ్బారావు, సం యుక్త కార్యదర్శి ముద్దాభక్తుని రమణయ్య, యిమ్మిడిశెట్టి నాగరాజు, రాజేశ్వరరావు, లోక నాథం, అద్దంకి రామమోహనరావు, రజనీకు మార్, కుంజేటి శ్రీనివాసరావు, గోపు ప్రభా రాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భయపెడుతున్న భైరవులు

- వీధి కుక్కలతో పరేషాన్
- రాత్రివేళ ద్విచక్రవాహనదారులపై దాడులు
- చిన్నారులు, మూగజీవాలకూ తప్పని కాట్లు!
- నియంత్రణ చేపట్టని అధికారులు



తూములూరులో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

కొల్లిపర: మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు విజృంభిస్తున్నాయి. ప్రధానంగా రాత్రి సమయంలో వీధుల్లోకి వెళ్లాలన్నా, బైకుపై ప్రయా ణించాలన్నా ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యే పరిస్థితి నెలకొంది. కుక్కలను అదుపు చేసేవారు లేక పోవడంతో వీధుల్లో గుంపులు గుంపులుగా పగలు, రాత్రి అనే తేడాలు లేకుండా స్వైర విహారం చేస్తూ చిన్నా, పెద్ద తేడా లేకుండా నిత్యం ఏదో ఒక చోట చిన్నారులు, మూగజీవాలు, బాట సారులు, వాహనదారులపై దాడి చేస్తున్నాయి. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే జనం జంకే పరిస్థితి నెలకొని ఉంది. కుక్కల దాడిలో గాయ పడి మూగజీవాలు మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు.

చిన్నారులు, మూగజీవాలపై దాడి

మండలంలో జనవరి, ఫిబ్రవరి, మార్చిలో వివిధ గ్రామాల్లో కుక్క కాటుకి గురైన సంఘనలు ఇలా ఉన్నాయి. వీటి కాటుకి గురైన వారు చాలా మంది ఉన్నారు. కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడు నెలలుగా కుక్క కాటుకి గురై చికిత్స తీసుకుంటున్న వారి సంఖ్య పరిశీలిస్తే వీటి పరిస్థితి అర్థమవుతుంది. జనవరిలో 140 మంది, ఫిబ్రవ రిలో 122 మంది, మార్చి 10వ తారీకు లోపల 33 పైగా కేసులు నమోదవడం గమనార్హం. అయినా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారు.

కుక్కలకు శస్త్రచికిత్సలు కరువు

గ్రామాల్లో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగి పోతోంది. ఒక్కో గ్రామంలో వందల సంఖ్యలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ బాట సారులపై, వాహనదారులపై, చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయి. కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో వదిలిపెట్టడం, కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి వాటిని నియంత్రిం చాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పంచాయతీ రాజ్, వెటర్నరీ శాఖల మధ్య సమన్వయం లేక తమ పరిధిలో లేదని నిర్లక్ష్యంగా సమాధానాలు దాటవేస్తున్నారు. ఏదిఏమైనా ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

మండలంలో దావులూరు, తూములురూ, కొల్లిపర, అన్నవరం గొడపాలెంతో పాటు వివి ధ గ్రామాలల్లో కుక్కల బెడద ఎక్కువ ఉన్న ట్లు రెండు రోజుల క్రితం మా దృష్టికి వచ్చిం ది. త్వరలోనే పంచాయతీ కార్యదర్శులు, వెటర్నరీ శాఖల అధికారులతో సమీక్షించి కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో వదిలే యడం, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం వంటి చర్యలు తీసుకుంటాం.

–భార్గవ్, ఇన్‌చార్జి ఎంపీడీవో, కొల్లిపర

3,4,5 తరగతులను విలీనం చేయవద్దు

హయ్యర్‌పేట వాసుల వినతి



మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మీనారాయణ

తెనాలిఅర్బన్: తెనాలి రెండోవ వార్డు హయ్యర్‌పే టలోని కాకి జేసుదాసు మెమోరియల్ ఎలిమెంటరీ స్కూల్‌లో 3,4,5 తరగతులను తీసివేయడం దారుణమని, వాటిని ఐతానగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడాన్ని అడ్డు కుంటామని హయ్యర్‌పేట వాసులు హెచ్చరిం చారు. హయ్యర్‌పేటలోని ఎలిమెంటరీ స్కూల్‌లో మంగళవారం స్థానికులతో ఎంఈవో మేకల లక్ష్మీనా రాయణ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానికులు దీనిలో పాల్గొని విద్యా ర్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో పాఠశా లలోని తరగతులను తీసివేయడం తగదన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మీనారాయణ మాట్లాడు తూ విద్యాశాఖ నిబంధనల ప్రకారం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే ఇతర స్కూల్‌లోకి విద్యా ర్థులను పంపడం జరుగుతుందన్నారు. దీనివలన మోడల్ స్కూల్‌గా ఆ పాఠశాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూసుకోవాలని సూచించారు. స్కూల్‌లో సమా వేశం జరుగుతుందని తెలుసుకున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు, స్థానికులు, 3,4,5 తరగతులను ఇక్కడే ఉంచే విధంగా తీర్మానం చేసి ఎంఈవోకు దానిని అందజేశారు. స్థానికులు మాట్లాడుతూ ఎలి మెంటరీ స్కూల్‌లోని విద్యార్థులను వేరే పాఠశాల లకు పంపాలని చూడటాన్ని తాము వ్యతిరేకిస్తు న్నట్లు ప్రకటించారు. 1962 నుంచి పాఠశాల కొన సాగుతుందని, దానిని మూసేందుకు కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. స్థానికులు పాఠశాల తర గతులను కొనసాగించాలని నినాదాలు చేయడంతో ఎంఈవో లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో మాట్లాడి తరగతులు కొనసాగి స్తామని హామీ ఇవ్వడంతో వారు అక్కడి నుంచి వెళ్ళిపోయారు. కార్యక్రమంలో అంబటి విజయ్‌రా జు, అందే శ్యామ్, కాకిదేవ సహాయం, అందె ధర్మజ్ఞాని, పిల్లి తిరుపతయ్య, పిల్లి నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీను, సిహెచ్. నాగరాజు, వంపుగళ్ళ సురేష్, గద్దం బాబీ, మధిర సాత్విక, దోనె సుధీర్, పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

తెనాలి టౌన్: వ్యవసాయరంగంలో వస్తున్న సాంకే తిక మార్పులను అందిపుచ్చుకోవాలని రైతులకు గ్రామ సర్పంచ్ డి.పవన్‌కుమార్ సూచించారు. మంగళవారం రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు రైతులకు ఆధునిక వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ స్వరూ పాన్ని తెలిపే చిత్రాలను రంగవల్లులతో సుందరం గా తీర్చిదిద్దారు. గ్రామంలో నివసిస్తు రైతులతో మమేకమై పంటల సాగు విధానంపై మెలకువలు తెలుసుకుంటున్నారు. అదే విధంగా వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు నేర్చుకున్న సాంకేతిక విష యాలను రైతులకు అర్థమయ్యేలా వివరించారు. ముఖ్యఅతిధిగా గ్రామ సర్పంచ్ పవన్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామ స్వరూపంతో పాటు పలు సాంకేతిక అంశాలపై వ్యవసాయ విద్యార్థులు అవగాహనతో కూడిన నమూనాలను ప్రదర్శిం చడం అభినందనీయమని కొనియాడారు. శిక్షణలో భాగంగా విద్యార్థులు రైతుల పట్ల కనబరుస్తున్న ఆసక్తి భవిష్యత్తులో వారి ఉన్నతికి దోహదపడుతుం దని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ప్రదర్శించిన వ్యవసాయ చిత్రాలు రైతులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో కల్యాణం శివప్రసాద్, కల్యాణం మల్లిఖార్జున, తన్నీరు శ్రీనివాసరావు, వీఎ.నాగరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తి అలవర్చుకోవాలి



విద్యార్థులతో ఏర్పాటు చేసిన నూతన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కంపెనీ

తెనాలిరూరల్: విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వి. జయంతిబాబు అన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కంపెనీని మంగళవారం ప్రారంభించారు. ముఖ్యఅతి థిగా పాల్గొన్న ఎంఈవో విద్యార్థులకు స్కౌట్స్ అం డ్ గైడ్స్ విధివిధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా స్కౌట్ వ్యవస్థాపకులు బ్రెడెన్‌పాల్ చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గుంటూరు జిల్లా కార్య దర్శి ఎం. ఏడుకొండలు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు అనురాధ, నారాయణమూర్తి విద్యార్థు లకు స్కౌట్స్ యూనిఫామ్ బహుకరించారు. నూత నంగా చేరిన 32 మంది విద్యార్థులతో ఆరంభ వేడుక నిర్వహించి ప్రమాణం చేయించారు. విద్యా ర్థుల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవాభావం పొందించడా నికి స్కౌట్ అండ్ గైడ్ ఉద్యమం ఎంతగానో ఉప యోగపడుతుందని ఏడుకొండలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల స్కౌట్ మాస్టర్‌లు జె. నారాయణస్వామి, సీహెచ్ నాగేశ్వరరావు, గైడ్ కెప్టెన్ కె. కామాక్షి సీహెచ్ మానస, ఉపాధ్యా యులు పుట్టా జనార్ధన రావు, ఉదయభాస్కర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు



బహుమతులు సాధించిన వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు

తెనాలి టౌన్: కళల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంపొం దించుకుని ఉన్నతంగా రాణించడం అభినందనీ యమని జేఎంజే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైనీ పేర్కొన్నారు. స్థానిక జేఎంజే మహిళా కళా శాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటుకున్నారు. ఫేస్ పెయింటింగ్, క్లే మోడలింగ్, పోస్టర్ పెయింటింగ్, ఫ్యాషన్ పెరడ్, టీ షర్ట్స్ డిజైనింగ్, తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ నుంచి డాక్టర్ కేపీ బాబు, క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ నుం చి ఎస్.జయశేఖర్, ఆంధ్ర ప్యారిస్ తెనాలి ఫైన్ ఆర్ట్స్ నుంచి జేఎంజే మహిళా కళాశాల విజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.హేమలత పాల్గొని న్యాయ నిర్ణేతలుగా వ్యవహించారు. ఈ పోటీల్లో విజేత లుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళా శాల వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మేరి శారద, కల్చరల్ కనీ ్వనర్ డాక్టర్ దాసరి విజయలక్ష్మి, కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



తెనాలి టౌన్: బ్యాంక్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం స్థానిక గాంధీచౌక్‌లోని ఎస్‌బీఐ బజార్ బ్రాంచ్ వద్ద యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. యూనియన్ రీజనల్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంక్‌లో సిబ్బంది కొరత భర్తీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చలేదని ఆరోపించారు. నూతన ఉద్యోగుల భర్తీ ప్రశ్నార్థకంగా మారిందని అం దోళన వ్యక్తం చేశారు. వారానికి ఐదు రోజులు పనివేళలు అమలు చేయాలని, మేసెంజర్స్ రిక్రూ ట్‌మెంట్ చేపట్టాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించడంతో పాటు యూనియ న్‌కు ఇచ్చిన హామీలన్ని తక్షణమే నేరవేర్చాలని నినదించారు. కార్యక్రమంలో ఆర్‌బీవో లోకల్ సెక్రటరీ మణికంఠ, ఇతర బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్డ్స్ ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజేష్ నియామకం



తెనాలి టౌన్: సెంటర్ ఫర్ యాక్ట్స్ అండ్ రైట్స్ డెవలె ప్‌మెంట్ సొసైటీ (కార్డ్స్) ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా పట్టణానికి చెందిన అందె రాజేష్ నియమితులయ్యారు. సంస్థ వ్యవస్థాపకులు ఉత్తరాది ప్రసాద్ మంగళవారం రాజేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. సంస్థ ద్వారా రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు ఎదురవుతున్న ఇబ్బందులను చట్టపరంగా ఎదుర్కొవడానికి మంచి అవకాశంగా భావిస్తున్నానని రాజేష్ తెలియజేశారు. అందరి సహకారంతో సంస్థ అభి వృద్ధితో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన ఉత్తరాది ప్రసాద్ నమ్మకాన్ని వమ్ముచేయకుండా సంస్థ తోడ్పాటుకు కృషి చేస్తానని భరోసానిచ్చారు.

22లోపు దరఖాస్తు చేసుకోండి

తెనాలిఅర్బన్: బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణాల కోసం ఈ నెల 22 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఒక ప్రకటనలో సూచించారు. బీసీ కార్పొరేషన్ పరిధిలో బీసీ, మైనార్టీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, వైశ్యాస్, బ్రాహ్మణ, క్షత్రియ కులాల కు సంబంధించిన వారు ఉన్నరాని తెలిపారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఆదాయ, కుల ధృ వపత్రంతో మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసు కోవచ్చని చెప్పారు. ఈ నెల 11వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివరాలకు పురపాలక సంఘ కార్యాలయంలో మెప్మా విభాగంలో సంప్రదించాలని సూచిం చారు.

తెనాలిలో పర్యటించిన అసిస్టెంట్ కలెక్టర్



రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగనాథ్

తెనాలిఅర్బన్: పట్టణంలో మంగళవారం అసిస్టెంట్ కలె క్టర్ పవర్ స్వప్నిల్ జగనాథ్ పర్యటించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పలు రికార్డులను పరిశీ లించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 4లైన్ల రహదారి, వీఎస్సార్ కళాశాల సమీపంలోని రక్షిత మంచినీటి పథక ప్రధాన పంప్ హౌస్‌ను, సమీపంలోని సైకస్ పార్కు, రజక చెరువు, కంపోస్టు యార్డు, చినరావూరు పార్కు, పూలే కాలనీలోని ఎస్‌టీపీ ప్లాంట్ పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్‌టీపీ ప్లాంట్ ట్రయిల్‌రన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, ఏఈ సూరిబాబు, టీపీవో సాంబశివరావు, పలువురు మున్సిపల్ అధికారులు ఉన్నారు.

కమనీయంగా రుక్మిణీ కల్యాణం



రుక్మిణీ కల్యాణంలో మంగళసూత్రాలను భక్తులకు చూపుతున్న అర్చకులు



హాజరైన భక్తులు

తెనాలి: స్థానిక కొత్తపేటలోని తాలూకా హైస్కూల్ మైదానంలో జరుగుతున్న అష్టోత్తర శతకోటి శ్రీరా మనామ పారాయణ మహాయజ్ఞ పూర్ణాహుతి మహోత్సవాలు కొనసాగుతున్నారు. ఈనెల 9-14 తేదీల్లో జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో మంగళ వారం శ్రీ రుక్మిణీ కల్యాణాన్ని కమనీయంగా నిర్వ హించారు. వైఖానస ఆగమ పండితులు నారా యణం గోవర్ధన్ లక్ష్మీ రఘురాం, వేదాంతం నాగ మారుతి, రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, ఆర్‌వీ కిరణ్, సురేష్ బృందం వైదిక క్రతువు నిర్వహించారు. ప్రవ చనకర్త బ్రహ్మశ్రీ మాచిరాజు వేణుగోపాల్ తమ ప్రవచనంలో రుక్మిణి కల్యాణం విశిష్టతను వివరిం చారు. అలాగే శ్రీరామనామ మహిమను భక్తులకు తెలియజేశారు. సాయంత్రం భక్తులు చేత సామూహిక సింధూర పూజాది కార్యక్రమాన్ని వైభ వంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రవచనం కర్త వద్దిపర్తి పద్మాకర్ చేసిన ప్రవచనామృత కార్య క్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తెలుగు పండితులు బ్రహ్మశ్రీ ములుకుట్ల విశ్వనాథశర్మ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. భగవద్ రామానుజ దాసుడు జంధ్యం రామారావు దంపతులు కార్యక్రమాల నిర్వహణకు భక్తి పూర్వక సహకారం అందించారు. విశేషంగా వచ్చిన భక్తు లకు ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీపంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బందం, సంకీర్తన సేవాసమితి, శ్రీవిఖనస శ్రీని వాస ట్రస్ట్ సభ్యులు మూర్తి అనురాధ, వెంకటేశ్వర రావు, గుడివాడ బాలకృష్ణ, మడుపల్లి చంద్రశేఖర్, మాజేటి వెంకటేష్, గోలి సోమశేఖర్ తదితరులు పర్యవేక్షించారు.

కేజీ ప్లాస్టిక్‌కు.. కిలో పంచదార పంపిణీ

మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిషనర్ శేషన్న, ఏసీ లక్ష్మీపతిరావు

తెనాలిఅర్బన్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రిం చే కార్యక్రమంలో భాగంగా 120 మైక్రాన్ల లోపు ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, సంచులను కేజీ తెచ్చి తమకు ఇస్తే (కేజీ టమోటా, కేజీ పంచదార, కేజీ సేమ్యా, ఆరు కోడిగుడ్లు, అరలీటరు పాలు) వీటిలో ఒక వస్తువును పంపిణీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ప్రకటించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధ సన్నాహక సదస్సును మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా షెడ్డులో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన తెనాలి పట్టణంలోని శివాజీచౌక్, మున్సిపల్ కార్యాలయాల వద్ద ప్లాస్టిక్ వస్తువుల సేకరణ కేం ద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని ప్రజలు కేజీ ప్లాస్టిక్‌ను కేంద్రంలో అందజేసి వారికి నచ్చిన వస్తువును తీసుకువెళ్ళవచ్చని సూచించారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అసిస్టెంట్ కమి షనర్ వీఎం లక్ష్మీపతిరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఉపయోగించడం వలన పర్యావ రణానికి హానీ కలుగుతుందని తెలిపారు. వ్యాపారులు వీటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలు కూడా జూనపనార, క్లాత్ సంచులు ఉపయోగించాలని సూచించారు. అనం తరం కరపత్రాలు ఆవిష్కరించారు.ఏసీపీ శివన్నారా యణ, ఆర్‌వో రాంప్రసాద్, మెప్మా సీఎంఎం విజయ కుమారి, పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌సీపీలు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎరుకల సేవా సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఎన్నిక



జిల్లా కమిటీ నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు, సభ్యులు

తెనాలి: ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఎరుకల సేవాసం ఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఎంపిక, ప్రమాణస్వీకా రోత్సవం మంగళవారం తెనాలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక బాలాజీరావుపేటలోని రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవర కొండ శంకరరావు, రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షం లో ఉదయం 11 గంటలకు నూతన కమిటీని ఏర్పాటుచేసి, అనంతరం వారిచేత ప్రమాణస్వీ కారం చేయించారు. సేవాసంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు రాగిరి కళ్యాణి ఏసు,ప్రధాన కార్య దర్శి కుంభ నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మేచర్ల పండు గోపి, జిల్లా కోశాధికారి మేచర్ల ఏసు, అధికార ప్రతినిధి శ్రీరామ్ సాంబశివరావు పర్యవే క్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల ల్నుంచి మహిళలు హాజరయ్యారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గరిక శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలపర్తి రాంప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్నాథం సాంబశివరావు, పల్నాడు జిల్లా అధ్య క్షుడు మేడా పోతురాజు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఇట్టా ధనకోటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర కొండ రాము, రాష్ట్ర మహిళా కన్వీనర్ చినుకుని విజయ, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి వీర్లాఅంకయ్య, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ పవన్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కుతాడి నాంచారయ్య, రాష్ట్ర కార్యదర్శి కందుల అశోక్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కుంభ బుజ్జమ్మ, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు మేడాసరి వెంకటరామయ్య, పాలపర్తి కుసుమీర పాల్గొన్నారు.

మహిళల పురోభివృద్ధికి భారతీయ స్టేట్‌బ్యాంక్ తోడ్పాటు



రూ.10 కోట్ల చెక్కును అందజేస్తున్న డీజీఎం కృష్ణకుమార్ బి.ప్రభు

తెనాలి: సమాజంలో ప్రతి మహిళ ఉన్నతస్థాయికి ఎదగాలని, అందుకు కావాల్సిన చైతన్యాన్ని మహి ళలు అందిపుచ్చుకోవాలని భారతీయ స్టేట్‌బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణకుమార్ బి.ప్రభు అన్నారు. బ్యాంకులను ఆలంబనగా చేసుకుని మహిళలు ఆర్థిక పురోగతిని సాధించేందుకు ప్రయత్నించాలని, ఇందుకు భారతీయ స్టేట్‌బ్యాం కు చేయూతనిస్తుందని తెలిపారు. స్టేట్‌బ్యాంక్, మారీసుపేట శాఖలో మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో డ్వాక్రా గ్రూపుల మహిళలకు రూ.10 కోట్ల రుణమొత్తం చెక్కును ఆయన అంద జేశారు. రుణాలను సద్వినియోగం చేసుకుని మహి ళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆయన సూచించారు. మహిళల పురోభివృద్ధిలోనూ స్టేట్ బ్యాంక్ పాత్ర ఉంటుందన్నారు. డెప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణకుమార్ బి.ప్రభు, స్టేట్‌బ్యాంక్ రీజినల్ మేనేజర్ వీవీ జగదీష్‌కుమార్, మారీ సుపేట శాఖ మేనేజర్ మల్లికార్జునరావు, చీఫ్ మేనే జర్ వెంకటేశ్వరావు చేతులమీదుగా మహిళలకు చెక్కును అందజేశారు. బ్యాంక్ సిబ్బంది పాల్గొ న్నారు. మార్కెటింగ్ మేనేజర్ కర్ల శ్రీనివాసరావు, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ స్నేహలత పర్యవేక్షించారు.

వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ



తెనాలి టౌన్: మానవసేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని శ్రీ మహాత్మా సేవా శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ మహాత్మా సేవా శాంతి ఆశ్రమంలో వృద్ధులకు సేవా కార్యక్రమం చేపట్టారు. తెనాలి సేవా మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు మొవ్వా పున్నయ్య, సుహాసిని దంపతుల కుమా రుడు వెంకట శివనాగేశ్వరరావు నూతన వస్త్ర బహు కరణ వేడుక సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ నిర్వహించారు. కార్య క్రమంలో ఎస్వీయోగ కన్వీనర్ ఎం.రమణయ్య, కరి ముల్లా బాబు, శ్రీకాంత్, శ్రీను నాయక్, వాసు, వై.కోటేశ్వరరావు, పలువురు యోగసాధకులు పాల్గొన్నారు.